జిల్లా పరిషత్ చైర్మన్‌కు సీపీ విష్ణు వారియర్ పరామర్శ

మధిర, అక్టోబర్ 7: జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజును సీపీ విష్ణు వారియర్ శనివారం పరామర్శించారు. జడ్పీ చైర్మన్ మాతృమూర్తి దేవకరుణ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన విషయం విదితమే. ఈ మేరకు సీపీ విష్ణు శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ నివాసంలో ఆయనను కలిసి పరామర్శించారు. ఆయన మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈజీఎస్ ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఈజీఎస్ సిబ్బంది

కూసుమంచి, అక్టోబర్ 7: ఉపాధి హామీ సిబ్బందికి పే స్కేల్ ఇవ్వాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నాలుగు మండలాల ఈజీఎస్ ఉద్యోగులు ఎమ్మెల్యే కందాళకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, జిల్లా ఈజీఎస్ ఉద్యోగుల నాయకులు కోటేశ్వరరావు, అప్పారావు, సునిత, శ్రీదేవి, కరుణ, నర్సింగ్ మనోహర్, తులసి, నరేశ్ పాల్గొన్నారు.

ఎల్ ఈడీ బల్బులతో విద్యుత్ ఆదా: ఏడీఈ

కూసుమంచి, అక్టోబర్ 7 : వినియోగదారులు ఇండ్లలో ఎల్ఈడీ బల్బులు వాడి విద్యుత్‌ను ఆదా చేసుకోవాలని ఏడీఏ కోక్యా నాయక్ వినియోగదారులను కోరారు. శనివారం ఆయన స్థానిక బిల్లింగ్ కార్యాలయం, ఏడీఏ కార్యాలయాల్లో సబ్సిడీపై అందించే బల్బుల కౌంటర్‌ను ప్రారంభించారు. ఏఈ గ్రేస్ సుజన్ పాల్గొన్నారు.

పండ్ల మొక్కల సాగుకు ప్రోత్సాహం: ఏవో

కూసుమంచి రూరల్, అక్టోబర్ 7: పండ్ల మొక్కలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఏవో రామడుగు వాణి తెలిపారు. శనివారం మండలంలోని గట్టుసింగారం రైతువేదికలో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పండ్ల మొక్కలు సాగుచేయదలిచిన రైతులు సంబంధిత ఏఈవోలను సంప్రదించాలని సూచించారు. సర్పంచ్ నెల్లూరి ఖాదర్‌బాబు, ఏఈఓ వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని జడ్పీ చైర్మన్‌కు వినతి

మధిర టౌన్, అక్టోబర్ 7: మధిర 8వ వార్డులోని విద్యాసాగర్‌కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు ఏర్పాటు చేయాలని ఆ కాలనీవాసులు శనివారం జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజుకు వినతిపత్రం అందజేశారు. షేక్ చాంద్‌పాషా, పఠాన్ అహ్మద్‌ఖాన్, రామారావు, నరసింహారావు, ఆనందరెడ్డి, పార్థసారథి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా అధ్యక్షురాలిగా సరిత

తిరుమలాయపాలెం, అక్టోబర్ 7: జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా అధ్యక్షురాలిగా తిరుమలాయపాలెం మండలం కాకరవాయికి చెందిన కొత్తపల్లి సరిత నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో సరితకు రాష్ట్ర అధ్యక్షుడు సంపత్‌కుమార్, కార్యదర్శి అరుణ్‌కుమార్ నియామకపత్రాన్ని అందజేశారు.

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, అక్టోబర్ 7: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే అర్చకులు స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున మంగళవాయిదాల నడుమ ఆలయంత తలుపులు తెరిచి పూజలు నిర్వహించారు. అభిషేకం అనంతరం పట్టువస్త్రాలు ధరింపజేసి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

మధిర టౌన్, అక్టోబర్ 7: మధిరలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం దాతలు తూములూరి ఉపేందర్‌రావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చిన్నహనుమంతరావు, కంభంపాటి రామశేషయ్య, లక్ష్మీకాంతమ్మ, కాలం వీరభద్రుల వితరణతో అనాథలకు, యాచకులకు, భక్తులకు అన్నదానం చేశారు. ముందుగా దాతలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కపిలవాయి జగన్మోహన్‌రావు, వెచ్చా శ్రీనివాసరావు, తూములూరి ఉపేందర్, కంభంపాటి కొండలరావు, వేముల హర్షిత, మేడేపల్లి నాగేశ్వరరావు, జంగాల శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే మధిర అభివృద్ధి

- దళితబంధు పథకం రాష్ట్రంలోని ఎస్సీలకు వరం లాంటిది
- బీఆర్ఎస్‌లో చేరికల సభలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

బోనకల్లు, అక్టోబర్ 7: సీఎం కేసీఆర్ పాలనలోనే మధిర నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. దళితబంధు పథకం ఎస్సీలకు వరం లాంటిదని స్పష్టం చేశారు. మండలంలోని నారాయణపురంలో కాంగ్రెస్ నుంచి వంద కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. 55 ఏళ్ల సుదీర్ఘ కాంగ్రెస్ పాలనలో దళితులకు ప్రభుత్వ పథకాలేవీ అందలేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క 15 ఏళ్లుగా మధిర ఎమ్మెల్యేగా ఉంటూ ఇక్కడి ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుంచి తనను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు చేబ్రోలు మల్లికార్జునరావు, బంధం శ్రీనివాసరావు, వేమూరి ప్రసాద్, కరివేద సుధాకర్, కాకాని శ్రీనివాసరావు, కాకాని హనుమంతరావు, సూర్యదేవర సుధాకర్, తమ్మారపు బ్రహ్మయ్య, గద్దల వెంకటేశ్వర్లు, వెంగళ కనకయ్య, పున్నం రాములు, శ్రీరంగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశంలోనే అగ్రగామి తెలంగాణ

పింఛన్ పెంపు పత్రాల పంపిణీలో పాలేరు ఎమ్మెల్యే కందాళ

పింఛన్ పెంపు పత్రాల పంపిణీ సభలో మాట్లాడుతున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, అక్టోబర్ 7: సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆసరా, దివ్యాంగుల పింఛన్లను తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నన్నదని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని దివ్యాంగులకు పింఛన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో అందరి అవసరాలను తీర్చడంతోపాటు సంక్షేమంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. గతంలో ఇచ్చే వాటికి అదనంగా వెయ్యి రూపాయలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందన్నారు. అర్హులందరికీ నూతన పింఛన్లు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో 6,868 మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, బోడా మంగీలాల్, డీఆర్డీవో నుంచి డీపీఎం రేవతి, ఎంపీడీవోలు ఆర్ రమాదేవి, జలమారెడ్డి, రవీందర్ రెడ్డి, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతం మెరుగ్గా ఉండాలి: డీఐఈవో

ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న డీఐఈవో

ముదిగొండ, అక్టోబర్ 7: విద్యార్థుల హాజరు శాతం మెరుగ్గా ఉండాలని డీఐఈవో రవిబాబు సూచించారు. ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, ల్యాబ్, టీచింగ్ డైరీలను పరిశీలించి సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడారు. వారంలో కనీసం మూడు రోజులపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలి: ఎల్ వో

సిబ్బందితో మాట్లాడుతున్న లెప్రసీ అధికారి

ముదిగొండ, అక్టోబర్ 7: గ్రామీణ ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ ప్రవీణ సూచించారు. ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రోగులతో మాడ్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిపై అపోహలు భయం పోయేలా అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారి అరుణాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కూసుమంచి, అక్టోబర్ 7: మండలంలోని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల్లో ఖాళీల భర్తీకి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు కోరారు. ప్రభుత్వ గుర్తింపు లేదా ఎయిడెడ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వారు 9వ తరగతికి 10వ తరగతి చదువుతున్నవారు 11వ తరగతికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 31 చివరి తేదీ కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న పరీక్ష జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్లో http:/www.navodaya.gov.in లాగిన్ అయ్యి వివరాలు పొందాలని కోరారు.

ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కేసీఆర్ 'బతుకమ్మ' కానుక

కూసుమంచి/ కూసుమంచి రూరల్/ బోనకల్లు/ చింతకాని/ మధిర రూరల్, అక్టోబర్ 7: తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం ప్రతీ దసరాకు బతుకమ్మ కానుకగా చీరెలు పంపిణీ చేస్తోందని ప్రజాప్రతినిధులు అన్నారు. పాలేరు, మధిర నియోజకవర్గాల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని మహిళలకు శనివారం బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగ పూట మహిళలు ఆనందంగా ఉండేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా ఈ బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తోందని వివరించారు.

మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు

కూసుమంచిలో..

కూసుమంచి రూరల్లో..

చింతకానిలో..

మధిర రూరల్లో..

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★SUNEDGE MARKETING కంపెనీ యొక్క ఆర్గానిక్ ప్రొడక్ట్స్ డైరెక్ట్ సెల్లింగ్ పద్ధతి లో మార్కెటింగ్ చేయుటకు స్టోర్ ఒనర్స్, ఏరియా డిస్ట్రిబ్యూటర్స్, టీం లీడర్స్ కావలెను. సెల్ :6281277956
NTK-00000

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

PLOT FOR SALE

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.